# విద్యుత్ టారిఫ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

**జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర విద్యుత్ సంస్థలు (ఏపీ ఎస్పీడీసీఎల్, ఏపీ సీపీడీసీఎల్, ఏపీ ఏపీఈడీసీఎల్) ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై జనవరి 7 నుండి 8 వరకు విజయవాడలో, 10వ తేదీ కర్నూలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు షెడ్యూల్ ప్రకారం ఏపీఈఆర్సీ వారు విచారిస్తారని తెలిపారు. జిల్లా ప్రజలు తమ అభిప్రాయాలు -మిగతా 2లో

నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 04 జనవరి 2025 | పేజీలు 8

# ఎరువుల విక్రయాల్లో మోసాలు

- వ్యాపారుల మాయాజాలం
- బస్తాపై రూ.30 నుంచి రూ.100 వరకు తేడా..
- పని చేయని ఎరువులు, పురుగు, మందులు
- వ్యాపారులతో అధికారులు కుమ్మక్కు




***జలదంకి, మేజర్‌న్యూస్ :***

లావాపేక్షతో ఎరువుల వ్యాపారులు కల్తీ, నకిలీ మందులు విక్రయింస్తుండతో అన్నదాతలకు తీరని నష్టం వాటిల్లుతుంది. జలదంకి మండలంలోని ఎరువుల దుకాణాల్లో బస్తాపై 30 రూపాయల నుంచి 100 రూపాయల వరకు అధికంగా విక్రయిస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికారులు వ్యాపారులతో కుమ్మక్కయ్యారు. దాడులు చేయడం ఆపవేసి నాణ్యతలేని, ఎరువులు, పురుగుమందుల విక్రయాలను ప్రోత్సహిస్తున్నారు. ఇదే అదునుగా భావించి వ్యాపారులు మాయాజాలం చేస్తున్నారు. ఎరువుల రేట్లు అధికంగా ఉండడంతో రైతులు కోనలేక అప్పులు తెచ్చుకుని ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాత మనుగడను అటు ప్రభుత్వాలు.. ఇటు ఎరువుల వ్యాపారులు ప్రశ్నార్థకం చేస్తున్నారు. మండలంలో నాణ్యతలేని ఎరువులు రైతులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నకిలీ ఎరువుల పురుగు మందులతో ఉసురు తీస్తున్నాయి. బయో ఎరువుల్లో నాణ్యత కరువైంది. పంటలలో నకిలీ ఎరువులు మందులు వేసి దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతు భరోసా కేంద్రాల్లోనే ఎరువులు విక్రయించాల్సి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కొన్ని మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. దీంతో రైతులు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. వ్యాపారులు, మందులు ఎరువులను అధిక రేట్ల విక్రయిస్తున్న నియంత్రించాల్సిన అధికారులు చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు నెల మాముళ్లకు అలవాటు పడి, తమకు అనుకూలంగా ఉన్న వ్యాపారుల వద్ద ఎరువులు మందులు తీసుకోవాలని సిఫారస్ చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రేట్ల విషయంలో మాత్రం వ్యాపారులు తగ్గేదేలే అంటూ అధిక ధరలు విక్రయిస్తూ రైతులను పిండి పిప్పి చేస్తున్నారు. యూరియా బస్తాపై 50 నుంచి 70 రూపాయలు వరకు తేడాలు ఉన్నాయి. అలాగే పిచికారి మందులు, కంపెనీ, పంటను వంద రూపాయల నుంచి 200 రూపాయలు వరకు తేడా ఉంటుందని రైతులు చెబుతున్నారు. విక్రయా కేంద్రాలపై వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు పోరుపడలేక తనిఖీల పేరుతో హడావిడి చేస్తున్నారు. రికార్డులు చూసి తనిఖీలు చేసినట్లు ఫోటోలతో సరిపెట్టుకుంటున్నారు. దీంతో దుకాణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి జలదంకి మండలంలో రైతులకు న్యాయం చేయవలసిందిగా రైతులు కోరుతున్నారు. మండలంలోని ఎరువుల దుకాణాలపై అధిక రేట్లు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకొని వారి లైసెన్సులను రద్దు చేయాలని రైతులు కోరుతున్నారు.



# ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**డీఎంఅండ్‌హెచ్‌ఓ వెల్లడి**

*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*




జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఉద్యోగులందరు తప్పకుండా సమయ పాలన పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని సుజాత తెలిపారు. శుక్రవారం నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్స్‌కు పలు సూచనలు చేశారు. సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్స్ ఎఫ్ఆర్ఎస్ హాజరు సకాలంలో నమోదు చేయాలని, సమయపాలన కచ్చితంగా పాటించి విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు చేయని వారికి జీతాలు తగ్గించటం జరుగుతుందని తెలియజేశారు. ల్యాబ్ టెక్నీషియన్‌లందరూ ల్యాబ్‌లో పరీక్షలను మంచిగా నిర్వహించి సరైన ఫలితాలను అందజేయాలని తెలిపారు. అనంతరం డాక్టర్ ఎస్‌కె ఖాదర్ వలీ మాట్లాడుతూ.. క్షయ వ్యాధికి సంబంధించిన గళ్ల పరీక్షలను తగిన ప్రమాణాలతో -మిగతా 2లో

## సచివాలయ కార్యదర్శులు

# సమన్వయంతో విధులు నిర్వహించండి

**కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధుల నిర్వహణలో అన్ని విభాగాల కార్యదర్శులు సమన్వయంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. స్థానిక 52/1 ఇసుక డొంక, 52/2 గోపురం వీధి సచివాలయాలను కమిషనర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని రిజిస్టర్‌లను తనిఖీ చేసే క్రమం తప్పకుండా రిజిస్టర్లలో వివరాలను ప్రతిఒక్క కార్యదర్శి నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం కార్యదర్శులతో కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల పరిధిలోని టిడ్కో గృహ లబ్ధిదారులను గృహ ప్రవేశాలు జరిపేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. టిడ్కో గృహ సముదాయాలకు ప్రత్యేకంగా సచివాలయాలను కేటాయించి -మిగతా 2లో

# అంగిలి పురుగే.. అంతం చేస్తోందా ?

## జలాశయంలో కానరాని జలపుష్పాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయంలో నేడు వింత పరిస్థితి కానవస్తోంది. మునుపెన్నడు లేనివిధంగా ఓ పురుగు ఉధృతంగా ఉత్పత్తి కావడం చేపల అంతానికి కారణమైందా.. అనే చర్చ సాగుతోంది. గత ఏడాది మార్చి నుండి కూరకు కూడా మంచి గండి చేప దొరకని దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిపై భిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంగిలి పురుగు చిరు చేప మొదలుకొని భారీ చేపల మనుగడను ప్రశ్నార్థకం చేస్తోందన్న వాదన వినవస్తోంది. దీనికి కారణం లేకపోలేదు. గతంలో ఆ పురుగు కేవలం స్వల్ప పరిమాణంలో జలాశయంలో మనుగడ సాగించేది. చేపలతో పాటు వేగంగా పయనించే తత్వాన్ని కలిగి, గరుకుగా ఉంటూ జల పుష్పాలపై దాడి చేసే రక్కసి పురుగు వాటి రక్తాన్ని పీల్చి చంపి వేస్తున్న పరిస్థితి నెలకొని ఉంది. నేపథ్యంలో చేపలు జలాశయం లోతట్టున, ప్రాజెక్టు ముంగిట ఉన్న మడుగులోనూ మత్స్య సంపద జాడే కానరావడం లేదు. ఒక్కో చేపపై వందల సంఖ్యలో దాడి చేసి వాటిని పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటి దాడి నేపథ్యంలో మిగిలిన అరకొర చేపలు నీటిలో ఉన్న జమ్ములో, నాచులో దాగుకుంటున్నాయన్న అభిప్రాయం మత్స్యకారుల్లో వ్యక్తం అవుతోంది. ఈ దుస్థితితో వల విసిరి చేపలు పట్టుకుని జీవనోపాధి సాగించే నిరుపేద జాలర్ల జీవన పరిస్థితి కడు దయనీయంగా మారింది. చేపలు పునరుత్పత్తికి తావు లేకుండా గుడ్డు సీజన్లో కొందరు ముష్కరులు నిషేధిత అలివి వల వేట సాగిస్తూ వారి స్వలాభమే తప్ప పేద జాలర్ల గోడు పట్టించుకోవడం లేదు. చేప లేకపోవడానికి మరి ఒక కారణం ప్రతి నాలుగు సంవత్సరాలకి ఓసారి జలాశయంలో ఇతర సుదూర జిల్లాల నుండి చేప పిల్లలను నీటిలో మత్స్యశాఖ విడుదల చేస్తూ వచ్చేది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఆ ఊసే లేకుండా పోయింది. ఈ పరిస్థితి కూడా ప్రస్తుతం జలాశయంలో చేపలు ఉన్నాయా.. అనే సందిగ్ధాన్ని రేకెత్తిస్తున్నాయి. ఏదిఏమైనా అది వింత పురుగైన, ముష్కర వ్యాపారుల పని అయిన, చేపల వేటే జీవనోపాధి అయిన పేద జాలర్లకు నేడు గడ్డు కాలమే అన్నట్లు ఉంటుంది.

## న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



**కలిగిరి, మేజర్‌న్యూస్ :** కలిగిరి వింజమూరు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం కలిగిరి మండల జనసేన అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ, వింజమూరు మండల జనసేన సీనియర్ నాయకులు కమతం శ్రీనివాసులు, కలిగిరి సీనియర్ నాయకులు కోసూరు సురేష్, కలిగిరి జనసేన నాయకులు పాలిశెట్టి మాన్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి పలువురు శుభాకాంక్షలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా శివలంకి సుధీర్, అక్కయ్య శ్రీహరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చిత్రపటాన్ని బహూకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని సుధీర్ ఆకాంక్షించారు.

## నేడు 10 విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని శనివారం ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈవో-2 శ్రీనివాసులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అప్పసముద్రం. వెంగళరావునగర్, గండిపాళెం జడ్పీ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు గండిపాళెంలో, బిజ్జంపల్లి, గడ్డంవారిపల్లి, కృష్ణంపల్లి జడ్పీ పాఠశాలల విద్యార్థులకు ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ప్రేరణ తరగతులు జరుగుతాయన్నారు. మోటివేటర్‌గా వి.నారాయణరావు పాల్గొని తరగతులు నిర్వహిస్తారన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ కోటేశ్వరరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయగిరి, కుర్రపల్లి, బిజ్జంపల్లి, గండిపాళెం చినమాచనూరు, వరికుంటపాడు, దుత్తలూరు, నర్రవాడ, బ్రాహ్మణపల్లి, కృష్ణాపురం, సీతారామపురం సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10 నుంచి 1 గంట వరకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.

## ఏవీ రమణయ్య మృతికి సంతాపం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రెడ్‌క్రాస్ సీనియర్ శాశ్వత సభ్యులు, రెడ్‌క్రాస్ ఏఆర్‌వీ క్లీనిక్ కన్వీనర్ డాక్టర్ ఏవీ రమణయ్య మరణించడంతో ట్రెజరర్ సురేష్ జైన్, మలిరెడ్డి కోటారెడ్డితో కలిసి రమణయ్య పార్థివ దేహానికి శుక్రవారం నివాళులర్పించారు. ముందుగా నెల్లూరు రెడ్‌క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.. రమణయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. రమణయ్య కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని వారు ఆకాంక్షించారు.

## 11 మంది ఉద్యోగాలకు ఎంపిక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళా కార్యక్రమంలో 11 మంది అభ్యర్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రీన్టేక్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారన్నారు. ఇంటర్వ్యూలకు 34 మంది నిరుద్యోగులు పాల్గొనగా 11 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారి అబ్దుల్ ఖయ్యూం, వైస్ ప్రిన్సిపాల్ నర సింహులు, అధ్యాపకులు ఆక్మల్, విశ్వరూపాచారి పాల్గొన్నారు.

## విద్యుత్ టారిఫ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

తెలుపుటకు జిల్లా విద్యుత్ శాఖ కేంద్రమైన విద్యుత్ భవన్‌లో, జిల్లాలోని అన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయాల్లోనూ ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్ డివిజన్‌లు విద్యుత్ భవన్‌లో జరుగుతాయని, కావలి, కోవూరు, ఆత్మకూరు డివిజన్‌లు వారి డివిజన్ కార్యాలయంలో జరుగుతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని విద్యుత్ టారిఫ్‌పై తమ అభిప్రాయాలు తెలపాలని ఎస్ఈ కోరారు. అభిప్రాయాలు తెలిపేవారు ఈనెల 7, 8వ తేదీలల్లో విజయవాడలో కానీ, 10వ తేదీ కర్నూలులో కానీ డైరెక్ట్‌గా పాల్గొని అభిప్రాయాలు తెలుపవచ్చని, లేదా రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చని తెలిపారు. ఉదయం సెషన్‌లో డైరెక్ట్‌గా పాల్గొనే వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మధ్యాహ్నం సెషన్‌లో అవకాశం కల్పిస్తున్నారని, డైరెక్ట్‌గా ప్రజాభిప్రాయ సేకరణ జరుగుచోట వచ్చిన వారికి కూడా సమయాన్ని బట్టి అవకాశం కల్పిస్తామని తెలిపారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి



(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాల్సిందిగానూ, అన్ని అనుమానిత క్షయ వ్యాధిగ్రస్తులను పరీక్షించి సరైన ఫలితాలను అందించాల్సిందిగానూ, వాటికి సంబంధించిన వివరాలను యాప్స్‌లో పొందుపరచాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ.. మలేరియా యాక్టివ్, పాసివ్ రక్త పరీక్షల నమూనాలను నిర్దేశిత లక్ష్యాల ప్రకారం వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఈ సీజన్లో జ్వరపీడితులు ఎక్కువగా నమోదవుతున్న కారణంగా అందరికీ సకాలంలో రక్త పరీక్షలను నిర్వహించి వాటి యొక్క సక్రమమైన ఫలితాలను అందించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల ఫలితాలను తొందరగా గుర్తించి తగిన చికిత్స అందజేసి వ్యాధులు ప్రబలకుండా చేయుటకు దోహదపడాలన్నారు. అలాగే వారాంతపు, మాసాంతపు రిపోర్టులను సకాలంలో జిల్లా కార్యాలయానికి అందజేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఉమామహేశ్వరి, నాగార్జున, జిల్లా గణాంక అధికారి సహన, జిల్లాలోని ల్యాబ్ టెక్నీషియన్లు, క్షయ వ్యాధి నిర్మూలన సిబ్బంది, మలేరియా నిర్మూలన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు సమన్వయంతో విధులు నిర్వహించండి



(మొదటి పేజీ తరువాయి)

అక్కడి ప్రజలకు సంబంధించిన అన్ని పౌరసేవల కార్యక్రమాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా విధుల నిర్వహణ పై ప్రతిరోజు సచివాలయంలోని అన్ని విభాగాల కార్యదర్శులు ముందస్తుగా సమావేశం ఏర్పాటు చేసుకొని కార్యనిర్వహణలో సమన్వయంతో పాల్గొనాలని కమిషనర్ తెలియజేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటరీ, ప్లానింగ్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు ఇవ్వమని కమిషనర్ ఆదేసించారు. అనంతరం స్థానికంగా ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును కమిషనర్ తనిఖీ చేసి నీటి నాణ్యతను, సరఫరాను పరిశీలించారు. సమీపంలో అనధికారికంగా నిర్మించినయున్న రేకుల షెడ్డును గమనించి తొలగించమని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ 5వ వార్షికోత్సవం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నందు గడిచిన ఐదు సంవత్సరాలుగా చిన్న సంస్థగా ఏర్పడి ప్రస్తుతం జిల్లా స్థాయిలో ఎన్నో ప్రశంసా పత్రాలు పవర్ యూత్ స్వచ్ఛంద సేవ సొసైటీ అందుకోవడం జరిగింది. అనంతరం పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ వ్యవస్థాపకులు కోగిలి రమేష్ రాజు మాట్లాడుతూ.. 5వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మెడికవర్ హాస్పిటల్ ప్రక్కన నివసిస్తున్న 30మంది నిరుపేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సంస్థ అధ్యక్షులు మునివెంకట సూర్య మాట్లాడుతూ.. శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5వ తేదీ ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రగతి నగర్ మెయిన్ రోడ్డు నందు స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా పవర్ యూత్ స్వచ్ఛంద సేవా సొసైటీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు కాళహస్తి సుధాకర్, ట్రెజరర్ కమల్నాథ్, సభ్యులు యశ్వంత్, సాయిరెడ్డి, సాయితేజ, బాలాజీ, ధనలక్ష్మి, మన్నెం లక్ష్మణరావు, అఖిలు పాల్గొన్నారు.

# నందవరంలో వైభవంగా నిషాని కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం నందవరం గ్రామంలోని శ్రీశ్రీ హజరత్ నజర్ ఏ ఆలం షాహిద్ బాబా గంధ మహోత్సవం సందర్భంగా నిషాని కార్యక్రమాన్ని దర్గా అధ్యక్షులు సయ్యద్ కరిముల్లా షా బాబా, కమిటీ సభ్యులు గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఫకీరు జరబులు విన్యాసాలు బాణా సంచా పేలుళ్లతో కోలాహలంగా జండా ఊరేగింపు చేపట్టారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనల భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు. ఈనెల 23వ తేదీన గంధమహోత్సవం నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులు తెలిపారు. హిందూ ముస్లిం సోదరులు ఐక్యంగా ఉండి ఇక్కడ ప్రతి సంవత్సరం గంధ మహోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ నజర్ ఏ ఆలం షాహిద్ బాబా వారిని దర్శించుకుని ఏమైనా కోరికలు కోరుకుంటే ఆ కోరికలు నెరవేరుతాయి అని ఇక్కడికి వచ్చే భక్తుల నమ్మకంగా ప్రతి ఏటా జరిగే గంధం మహోత్సవంలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారని తెలిపారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గంధోత్సవంలో ప్రతిభక్తులు పాల్గొని స్వామివారి కృప పొందగలరని వారు భక్తులను కోరారు.

# వైన్ షాప్ పెట్టొద్దంటూ మహిళల నిరసన..

## విచారణ పేరుతో మహిళలను పోలీస్ స్టేషన్‌కు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలం కోదండరాంపురంలో బ్రాందీ షాప్ కట్టొద్దంటూ శుక్రవారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు అందరూ వెళ్లి పొలం గల వారిని అడగగా పొలం గల వారు మేము గేదెలు కు షెడ్ వేసుకొంటునము అని చెప్పటం జరిగింది. బ్రాందీ షాప్‌కు షెడ్డు ఇవ్వద్దంటూ భూమి యజమాన్ని మహిళలు భూమి యజమాని నేను ఇక్కడ గేదెల షెడ్డు వేసుకుంటున్నానని, నేను ఎవరికిస్తే మీకెందుకంటూ గొడవకు దిగడంతో, అక్కడ ఇరువర్గాలు మధ్య వాదోపాదాలు జరిగాయి. ఈ విషయంపై పొలం యజమాను జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విచారణ పేరుతో జలదంకి పోలీస్ స్టేషన్‌కు మహిళలను తీసుకువచ్చి సాయంత్రం వరకు ఉంచి పంపించారు. బ్రాండి షాపు పెట్టే చోట ప్రతిరోజు పిల్లలు స్కూల్‌కి వెళుంటారని, పశువులు తోలుకు పోయేవాళ్ళు వస్తుంటారని అందువల్ల ఇక్కడ బ్రాంచ్ పెట్టడం మంచిది కాదని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకొని ఇక్కడ బ్రాందీ షాప్ పెట్టవద్దంటూ మహిళలు వేడుకుంటున్నారు.

## గ్రామీణ వైద్యులకు ఏవీ రమణయ్య తీరని లోటు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గ్రామీణ గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీ, టీఎన్‌సీపీ, ఎఫ్ఎంపి సంఘాలకు గౌరవాధ్యక్షులుగా ఉన్న ఆదిమూలం వెంకటరమణయ్య శుక్రవారం, ఉదయం అనారోగ్య కారణంతో వైద్య సేవలు పొందుతూ మృతి చెందారు. వారి భౌతిక దేహాన్ని సంతపేటలోని తూకుమానిమిట్ట వారి స్వగృహం నందు పిఎంపి, ఆర్ఎంపి, టీఎన్‌సీపీ జిల్లా నాయకులు భౌతిక దేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆదిమాళం వెంకటరమణయ్య గ్రామీణ వైద్యులకు తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనశ్శాంతిని ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పీ.ఎం.పీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ఆర్ఎంపీడబ్ల్యూఏ అధ్యక్షులు కోలా రవీంద్రబాబు, టిఎన్‌సిపి అధ్యక్షులు షేక్ రసూల్, నరసాపురం ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, రమాదేవి, అమీర్ భాష, రాఘవులు, వెంకట సుబ్బయ్య, శేషయ్య, షేక్ గౌస్ బాషా, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** శుక్రవారం వింజమూరు బొమ్మరాజుచెరువు వద్ద ఉదయగిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నందు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను శాలువా కప్పి రైతుయంగ పద్దతిలో మామిడి కాయలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బూత్ ఇంచార్జి జాజుల శివరామయ్య యాదవ్, చోడవరం టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షులు మందపల్లి మదన్ యాదవ్‌లు అనంతరం నూతన సంవత్సరంలో పరిచయాలు సరికొత్త ఆశల లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ప్రజలు జీవించాలని 2025లో ప్రతి ఇంట్లో ఆనందల అభివృద్ధి కాంతులు వెల్లి వీరియాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని వారు తెలిపారు.

## కేజీబీవీలో సావిత్రిబాయి పూలే జయంతి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్తగా మహిళల విద్యాభ్యాసానికి ఎనలేని సేవ చేశారని విద్యార్థినులకు వివరించారు అనంతరం ఉపాధ్యాయునులు ఎస్.జి పి.రుక్సానా బేగం, కె.శైలజ, డి.వి.భార్గవిలను శాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థునిలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ : రిటైర్డ్ ఐఏఎస్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సాంఘిక సంక్షేమ బాల బాలికల వసతి గృహలను శుక్రవారం వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహలలో బాలబాలికలకు కల్పిస్తున్న వసతి సదుపాయాలను వార్డెన్ లను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డెన్ లను ఆదేశించారు. బాలుర వసతి గృహంలోని విద్యార్థులతో స్టడీ ప్రోగ్రెస్ గురుంచి తెలుసుకొని పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులతో ముఖముఖి నిర్వహించి స్టడీ అవర్స్‌లో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. హాస్టల్ లో భోజనం మెనుని అడిగి తెలుసుకొని రోజువారీ ఫుడ్ వివరాలు, స్టడీ అవర్స్‌లో మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని వార్డెన్ లకు సూచించారు.

# సావిత్రీబాయి ఫులే పోరాటం స్ఫూర్తిదాయకం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** లింగ వివక్ష, కుల అసమానతలపై సావిత్రీబాయి ఫులే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను సాధించేందుకు మనమంతా కృషి చేయాలని నాగార్జున ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ బి.సునీతారెడ్డి, ప్రిన్సిపాల్ ఎన్.లక్ష్మీదుర్గా అన్నారు. శుక్రవారం సావిత్రీబాయి జయంతిని పురస్కరించుకొని స్థానిక నాగార్జున స్కూల్‌లో సావిత్రిబాయి ఫులే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల విద్యకు ప్రాధాన్యం కల్పించి, అణచివేతకు గురైన వర్గాలకు న్యాయం దక్కేందుకు సావిత్రీబాయి తన జీవితాన్ని అర్పించారన్నారు. మహిళలను విద్యావంతులను చేయడానికి సావిత్రిబాయి ఫూలె ఎంతో శ్రమించారన్నారు. సావిత్రీబాయి ఫూలే వంటి సంస్కర్తలకు నివాళిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్యను ప్రోత్సహించేందుకు ప్రజలు, ప్రభుత్వం, ఉపాధ్యాయులు తమవంతుగా నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏ.చంద్రశేఖర్, చీఫ్ అడ్వైజర్ అన్నం సుబ్బారావు, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలేకి ఘన నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బీసీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి 194వ జయంతి కార్యక్రమం స్థానిక నెల్లూరు నగరం పూలే బొమ్మ సెంటర్ నందు జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ యు.మురళి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. సావిత్రి బాయు పూలే 194వ జయంతి సదర్భంగా నేటి మహిళా మూర్తులకు ఆదర్శమని దానికి ఉదాహరణే నేడు దేశ అత్యున్నత పదవి భారతదేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఒక్క మహిళా ఉందంటే అరోజు సావిత్రి బాయి పూలే చేసిన పోరాట పటిమే అని అలాగే ఆమె బాల్యవివాహాలు అరికట్టారు. భర్త చనిపోయిన తరువాత పూర్వ కాలంలో భార్యనికూడా వాళ్ళ చితిలో వేసి కాల్చేవారని, అటువంటి కార్యక్రమాలు చేయకూడదు అని సావిత్రి బాయి పూలే ఉద్యమం చేసి అవి అరికట్టారని, అలాగే వితంతువులు కూడా ఒంటరిగా కాకుండా మరలా పెళ్లి చేసుకోవాలి అనేక ఉద్యమాలు చేశారు. అలాగే సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటాలు చేసి, మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసి అలాగే ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అలాగే సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమ కారిణి సావిత్రి బాయి పూలే అని అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సావిత్రి బాయి పూలే జయంతి రోజున టీచర్స్ డే నిర్వహించాలని, అలాగే వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని బీసీ విద్యార్థి సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కో కన్వీనర్ లీలా మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్, బీసీ నాయకులు చంద్రశేఖర్, పెద్ది రాజు యాదవ్, విజయ్ శివ, సుధీర్, చరణ్ తదితరాలు పాల్గొన్నారు.

# సమాజంలో మహిళావిద్యకు నాందిపలికిన సావిత్రీబాయిపూలే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** 200 సంవత్సరాలనాడే సమాజంలో మహిళా విద్యకు నాందిపలికిన తొలిమహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయిపూలే అని విశ్రాంత ఉపాధ్యాయుడు, రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని ఆదిఆంధ్రా పాఠవాలలో సావిత్రీబాయి జయంతి వేడుకలను నిర్వహించారు. పూలే దంపతుల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రథమ మహిళాఉపాధ్యాయినిగా సావిత్రీబాయిపూలే స్వంతంగా ఒక మహిళా పాఠశాలను స్థాపించారన్నారు. జ్యోతిరావుపూలే, సావిత్రీబాయిపూలే దంపతులు మహిళా విద్యను ప్రోత్సహించారన్నారు. 200సంవత్సరాల క్రితం భారతీయసమాజంలో బ్రాహ్మణులు తప్ప ఇతరులు చదువుకునే పరిస్థితిలేని సమయంలో సావిత్రీబాయిపూలే స్వంతంగా పాఠశాల స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల ఉపాధ్యాయుడు నాగేంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకుడు తాటిపర్తి పెంచలయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పైనం పురం గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

## ఎమ్మెల్యే సోమిరెడ్డికి ధన్యవాదాలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పైనంపురం గ్రామపంచాయతీ చిన్న గిరిజన సంఘంలో 70 కుటుంబాలకు శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీ పాలకవర్గంతో అధికార పార్టీ నాయకులు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గిరిజనులకు ఈ సాయం అందించారు. స్థానిక సర్పంచ్ కావలి విజయ్ కుమార్, అధికార పార్టీ నాయకులు శోభన్ బాబు సంయుక్తంగా ఈ కార్యక్రమం జరిపారు. అనంతరం సర్పంచ్ కావలి మాట్లాడారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి పంపించిన దుప్పట్లు గిరిజనులకు ఇచ్చామన్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబాలు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా అధ్యక్షునికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో సావిత్రీబాయిపూలే జయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి 1 అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షకీలా తొలుత సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సావిత్రీబాయిపూలే జీవిత విశేషాలను వివరించారు. తొలి తెలుగు అధ్యాపకురాలు సావిత్రీబాయిపూలే మహిళావిద్యను ప్రోత్సహించారని పేర్కొన్నారు. అనంతరం చిన్నారులకు చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీకేంద్ర సమాయకురాలు విజయమ్మ, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలికలే రేపటి మహారాణులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నేటి బాలికలే రేపటి మహారాణులని ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకొని మహిళాఉపాధ్యాయదినోత్సవ వేడుకలను ఆమె ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రీబాయిపూలే చిత్రపటానికి అనంతలక్ష్మి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ప్రసంగిస్తూ సావిత్రీబాయిపూలే ఆనాటి సమాజంలో అవరోధాలు ఎదుర్కొని తొలిమహిళా ఉపాధ్యాయినిగా మహిళాలోకానికి కీర్తితెచ్చారన్నారు. స్త్రీలు చదువుకోవాలని, విద్యతోనే ఏదైనా సాధించవచ్చని ఆమె స్త్రీలకు మొట్టమొదటి పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. బాలికలు బాగా చదువుకొని వృద్ధి చెందాలని ఆమె కోరారు. ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు పొంది రాణించగలరని అనంతలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినిలు అనంతలక్ష్మి, లక్ష్మికుమారి, వినోదలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్తినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలకు వారసుడు పవన్ కళ్యాణ్

● ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు
● నివాళులర్పించిన జనసేన నూనె మల్లికార్జున యాదవ్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కుల మత బేదాలకు అంతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని జనసేన పార్టీ సీనియర్ నేత, కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఆమె జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మినీ బైపాస్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేసిన మహిళా ఉద్యమ కారిణి, సావిత్రి భాయి దంపతులు చేసిన కృషి ఎనలేనిదని ఆయన గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలే స్పూర్తితో జనసేన పార్టీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థాపించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఆశయ సాధనకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. జ్యోతిరావుపూలే, సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ దేశ ప్రజల దృష్టిని ఆకర్షించటం అభినందనీయమన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రి భాయి పూలే అడుగుజాడల్లో నడిచేందుకు జన సైనికులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.దేశ ప్రజలు సైతం పవన్ కళ్యాణ్ వైపు చూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అలాంటి నాయకుడు ఉంటే రాష్ట్రంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందని నూనె మల్లికార్జున యాదవ్ అభిప్రాయపడ్డారు. పవన్ కళ్యాణ్ ను ఒక చత్రపతి శివాజీలా భావించటం హర్షనీయమన్నారు. అలాగే టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు జనసేన పార్టీ అనేక సేవా కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. టిడ్కో నివాస ప్రాంతాల ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, సుందరామి రెడ్డి, జమీర్, కృష్ణారెడ్డి, రవి, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, అనుదీప్ రెడ్డి, గుర్రం కిషోర్, పవన్ యాదవ్, మహేష్, కస్తూరి, నందిని, జనసేన నాయకులు వీరమహిళలు పాల్గొన్నారు.

# మహిళా విద్యాప్రదాత.. సావిత్రిబాయి పూలే !




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కుల, మత బేధాల కతీతంగా సమాజాన్ని ప్రేమించి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమౌ తుందని నమ్మిన గొప్ప సాంఘిక సంస్కర్త – సావిత్రిబాయి పూలే అని నెల్లూరులోని డి.కె.బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. స్త్రీ విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమ కారిణి, ఉపాధ్యాయిని అయిన సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా, కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల ఆధ్వర్యంలో ఈరోజు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆధిపత్య వర్గాలను ధిక్కరించి అణగారిన కుటుంబాలను ఆదరించే లక్ష్యంతో 50కి పైగా పాఠశాలలను ప్రారంభించి బలహీన, స్త్రీజాతి విద్యా వ్యాప్తికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమ కారిణి.. సావిత్రిబాయి పూలే అని ప్రిన్సిపాల్ ఉద్ఘాటించారు. బాల్య వివాహాలకు, సామాజిక అసమానతలకు, లింగ వివక్షతకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటాలుబీ మహిళా సేవా మండల్ సంఘం ద్వారా నిర్వహించిన ఉద్యమాలు చిరస్మరణీయమని సమావేశంలో వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా, భారతీయ అంతరిక్ష రంగానికి విశేషసేవలందిన పద్మ విభూషణ్ సతీష్ ధావన్ వర్ధంతి సందర్భంగా, ఆయన వివిధ రంగాలలో చేసిన పరిశోధనల గురించి ప్రిన్సిపాల్ విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ కొండయ్య, ఎన్ఎస్ఎస్ అధికారులు కరుణ కుమారి, ప్రసన్న, భారతి, లెక్చరర్లు వెంకటేశ్వర్లు, వెంకట్రావు, శ్రీధర్, శివయ్య, చంద్రకళ, శ్రీదేవి, పద్మలక్ష్మి, కృష్ణవేణి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావానికి తరలిరండి

**జిల్లా మత్స్యకార సంక్షేమ సమితి అధ్యక్షుడు చెంచిగారి రమేష్**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** విజయవాడలో ఈనెల 5న జరగనున్న హైందవ శంఖారావం బహిరంగ సభకు అన్ని గ్రామాల నుంచి హిందువులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షులు చెంచిగారి రమేష్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దేవాలయాలపై రాజకీయ పెత్తందారుల నుంచి విముక్తి పొందేందుకు స్వయం ప్రతిపత్తి సాధన కోసం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5న విజయవాడ కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. దేవాలయాలలో రాజకీయ జోక్యాలు మితిమీరిపోతున్నాయని ప్రస్తుతం దేవాలయాల రక్షణ ఇబ్బందికరంగా మారిందన్నారు. అలాంటి తరుణంలో హిందువుల అవివేకం వల్ల కొందరు ఇతర మతాల వ్యక్తులు హిందుత్వంపై విషం కక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క హిందువు ఈ హైందవ శంఖారావం సభకు తరలివచ్చి హిందూ పరిరక్షణకు మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేడు జిల్లాకు వన్ మ్యాన్ కమిషన్ రాక

▶ ఎస్సీలు తరలి రావాలని పిలుపు : కొప్పాల రఘు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన్ మ్యాన్ కమిషన్, చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా శనివారం నెల్లూరు పర్యటనకు వస్తున్న సందర్భంగా నేడు 4న ఉదయం 10:30 నుంచి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో వన్ మ్యాన్ కమిషన్, చైర్మన్ అధికారులతో సమావేశమవుతారు. అనంతరం విజ్ఞప్తులు స్వీకరిస్తారు. ఈ విషయమై జిల్లాలో నలు మూలలా నివాసం కలిగిన ఎస్సీ పౌరులు, సంస్థలు, కుల సంఘాల ప్రతి నిధులు, మహిళ సంఘాలు, అసోసియేషన్లు భారీగా తరలిరావాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు పిలుపునిచ్చారు. ఈ మేరకు కొప్పాల రఘు మాట్లాడుతూ.. షెడ్యూల్ ఉప కులాల వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ దృష్టికి అభ్యంతరకర అంశాలపైనే విజ్ఞప్తులు చేయాలని తమ తమ అభిప్రాయాలను రాత పూర్వకంగా వ్రాసి అధికారులు ఏర్పాటు చేసిన కౌంటర్ల నందు రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం విజ్ఞప్తులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళికి శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ / బుచ్చి మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా ఆత్మీయుల అభినందనలతో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కార్యాలయం సందడిగా వుంది. నగర పంచాయతి అధికారులు, సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఆదికారులు ఛైర్ పర్సన్ సుప్రజని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం బుచ్చిరెడ్డి పాళెం పొదుపు సంఘాల సిఇఒ నర్మద ఐబి అంకయ్యతోపాటు పొదుపు సంఘాల ఆర్పీలు నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పంచాయతి సీనియర్ అసిస్టెంట్ మంజుల పతీ సమేతంగా వచ్చి ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళిని కలిసి నూతన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజ్యసభ సభ్యులు బీదని కలిసిన మిడతల



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావును రాష్ట్ర బీజేపీ నమామి గంగే కన్వీర్ మిడతల రమేష్ కలిసి శుభాకాంక్షలు తెలపారు. అనంతరం జిల్లాలోని పలు సమస్యలపై మస్తాన్ రావుతో చర్చించారు. అదేవిధంగా జిల్లా సాగునీటి అవసరాల అభివృద్ధికి తమ వంతు ప్రయత్నం కేంద్ర ప్రభుత్వంలో చేయాలని ఈ సందర్భంగా రమేష్ ఎంపీ మస్తాన్ రావుకు విజ్ఞప్తి చేశారు.

## విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్‌కు శుభాకాంక్షలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరం సందర్భంగా విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ సత్యనారాయణని టీచింగ్, నాన్ టీచింగ్ విభాగం వారు శుభాకాంక్షలు తెలియజేశారు. డీన్ లాంగ్ టర్మ్ రామారావు, ఏఓ రాములు, ఏఓ రమేష్ బాబు, ఏఓ ఆదినారాయణ రావు, ఏఓ వినోద్, ఏఓ ప్రశాంత్ కన్నా, ఏఓ సృజనలు శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం చేజర్ల ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతి నిధులు ఆవిష్కరించారు. చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి తశీల్దారు, ఎంపీడీఓ, ఎంపీటీసీ బాలిరెడ్డి రమాదేవి, వైస్ ఎంపీపీ తిరుపతి నాయుడులు సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరించి అందరికి అందజేశారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న పోలూరు సుబ్బయ్య



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున పలువులు శాస్త్ర సభ్యత్వం తీసుకుంటున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్పూర్తితో పలువురు ఆయన బాటలోనే పలువురు పయనిస్తున్నారు. అందులో భాగంగా అల్లిపురం తెలుగుదేశం పార్టీ మాజీ ఉపసర్పంచ్ పోలూరు సుబ్బయ్య టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఆయనకు కోటంరెడ్డి సోదరులు అభినందనలు తెలియజేశారు.

# ఆలయ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారతో సమీక్ష



**బోగోలు, మేజర్‌న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వేంకట క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. బోగోలు మండలం కొండ బిట్రగుంట బిలకుట క్షేత్రం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శుక్రవారం కావలి ఎమ్మెల్యే అధికారులతో ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న కోనేరు, గాలి గోపురం పనులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు, ప్రజలు, భక్తులు సహకరించాలని, ఆలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయం తర్వాత ఈ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అంత పేరు ప్రతిష్టలు వచ్చేలా ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాధాకృష్ణ, మాజీ ఆలయ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, జిల్లా వాణిజ్య విభాగ కార్యదర్శి లక్కాకుల మాధవరావు, సీనియర్ నాయకులు ఎల్. సుధీర్ బాబు, చిలకపాటి వెంకటేశ్వర్లు, యన్నబత్తిన వెంకటేశ్వర్లు, కంద్ర రఘురాం నాయుడు, రావి విజయ్ యాదవ్, రామ్మోహన్ రెడ్డి, సంజయ్, సుభాని, వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ఐ భోజ్యా నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొగ మంచు పరదా

▶ మంచులో ఇబ్బంది పడుతున్న వాహనదారులు




**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలో విపరీతమైన మంచు కురుస్తుండడంతో రైతులు, ప్రజలు వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. అదే ఎనిమిది గంటలైనా దట్టమైన పొగ మంచు పడడంతో రాజులు ఇళ్లల్లో నుంచి బయటికి రావడం లేదు వాహనదారిలో ఉదయం ఉదయగిరి రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దగ్గరికి వచ్చే వరకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక హేడ్ లైట్ ఏసుకొని హెడ్ లైట్ వేసుకొని వెళ్లాల్సి పరిస్థితి నెలకొంది.

# విద్యార్థి దశ నుంచే సైన్సు పట్ల ఆసక్తి పెంచుకోవాలి

- శాస్త్ర సాంకేతిక పరిశోధనలతోనే భారతదేశ అభివృద్ధి
- జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ
- ఘనంగా జిల్లాస్థాయి విద్య, వైజ్ఞానిక ప్రదర్శన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచే సైన్సు పట్ల విద్యార్థులు ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం నగరంలోని స్టోన్ హౌస్ పేటలోని ఆర్ఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో జిల్లాస్థాయి దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను డీఈఓ బాలాజీ రావుతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. శాస్త్ర సాంకేతిక పరిశోధనలతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యమని, అగ్రదేశాల సరసన భారత్ ముందంజ నిలిచేందుకు సైన్సు పరిశోధనలే కీలకంగా ఆమె చెప్పారు. నేడు మానవజాతి అనుభవిస్తున్న అత్యాధునిక సౌకర్యాలన్నీ విజ్ఞాన శాస్త్ర ఫలాలే అని ఆమె సైన్సు గొప్పతనాన్ని వివరించారు. విద్యార్థులందరూ భావి భారత శాస్త్రవేత్తలుగా రాణించేందుకు, వారి ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ప్రదర్శనలు ఎంతో అవసరమన్న ఆమె, ప్రతిఒక్క విద్యార్థి కూడా ఈ విజ్ఞాన ప్రదర్శనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రకృతిలోని విషయాలను పరిశీలించడం, ప్రయోగాలు చేయడం, ఫలితాలు రాబట్టడం వంటి సైన్సు సంబంధిత అంశాల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు తమవంతు కృషి చేయాలని సూచించారు. డీఈఓ బాలాజీరావు మాట్లాడుతూ.. పరిశోధనల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకుని మంచి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. జిల్లావ్యాప్తంగా 38 మండలాల నుంచి 114 ప్రదర్శనలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏర్పాటు చేశారని, వీటిలో ఆరు ఉత్తమ ప్రదర్శనలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని డిఇవో చెప్పారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్సు ప్రదర్శనలను అతిథులు తిలకించి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య, సైన్సు సెంటర్ ఇన్‌చార్జి కరుణాకర్‌రెడ్డి, హెచ్ఎం మధు సూదన్, విక్రమ సింహపురి యూనివర్శిటీ అధ్యా పకులు సాయినాథ్, గోపీకృష్ణ, కార్పొరేటర్ కామాక్షిదేవి, ఎంఇవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన 48వ డివిజన్ వైసీపీ కార్యకర్తలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గంలో 48వ డివిజన్ నుంచి పెద్దఎత్తున వైస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులతో షేక్ సిద్దిక్ శుక్రవారం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేత కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేత కేక్‌కట్ చేయించి.నూతన సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిక్ పలువురు మైనార్టీ నేతలు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆత్మకూరుకు రాని బస్సులతో ప్రయాణీకుల అవస్థలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు-ముంబాయి రహదారి ఉంది.. బైపాస్‌రోడ్డు ఉంది. డివిజన్, మున్సిపల్, నియోజకవర్గ కేంద్రంగా ఉంది.. అయినా అనేక ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి రావు. రెండుదశాబ్దాలకుపైగా పోరాటాలు చేసిన ప్రయాణీకులు, సమావేశాలు నిర్వహించిన నాయకులు, ప్రజాప్రతినిధులు అలసి పోయారు. కానీ ప్రయాణీకుల సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. అగచాట్లు తప్పడం లేదు. అదనపు భారం అనివార్యంగా ఉంది. ఇదంతా నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణ పరిస్థితి. నెల్లూరు-ముంబాయి రహదారికి 3కిలోమీటర్ల దూరంలో ఆత్మకూరు పట్టణం ఉంది. అదే ఈపట్టణానికి రవాణాపరంగా శాపంగా ఉందని సర్వత్రా భావిస్తున్నారు. గతంలో అన్నీ ఆర్టీసీ బస్సులు జాతీయరహదారిపై నెల్లూరుపాళెం కూడలినుండి ఆత్మకూరు పట్టణంలోకి వచ్చి వెళుతుండేవి. వచ్చి వెళ్లడానికి ఓ 10నిముషాల సమయం పడుతుంది. కానీ కొంతకాలం క్రితం ఇతర జిల్లాలకు చెందిన బస్సులను బైపాస్‌రైడర్లు అంటూ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా నెల్లూరుపాళెం నుండే రాకపోకలు సాగించసాగారు. క్రమీణా ఈజిల్లాలోని ఉదయగిరి, వాకాడు, నెల్లూరు డిపోలకు చెందిన బస్సులు కూడా పట్టణంలోకి రాకుండా నేరుగా నెల్లూరుపాళెంమీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. అనంతపురం, కర్నూలు, కడప జిల్లాలకు చెందిన కర్నూలు, కడప,అనంతపురం,బనగానపల్లి, పుట్టపర్తి, కళ్యాణదుర్గం తదితర డిపోల బస్సులు, ఉదయగిరి, నెల్లూరు, వాకాడు డిపోలకు చెందిన బస్సులన్నీ ఆత్మకూరు పట్టణంలోకి రాకుండా వెళుతుండడంతో ప్రయాణీకులు ఆయా ప్రాంతాలకు వెళ్లాలంటే నెల్లూరుపాళెంకు చేరుకొని బస్సెక్కాల్సి ఉంది. ఆయా ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు నెల్లూరుపాళెం వద్ద దిగాల్సి ఉంది. నెల్లూరుపాళెం నుండి 20రూపాయల అదనపుభారం వెచ్చించి ప్రయాసతో ఆటోల్లో ప్రయాణించాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఇతర జిల్లాలకు చెందిన బస్సులు రాత్రివేళల్లో , అర్ధరాత్రి, తెల్లవారుఝామున నెల్లూరుపాళెంకు వస్తుంటాయి. ఆసమయంలో దిగే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందిపడుతుంటారు. ఎవరైనా దూరప్రాంతాలనుండి ఆయా బస్సుల్లో వచ్చేవారు ఆసమయంలో ఆటోలు లేక కూడా ఇబ్బందిపడుతుంటారు. అప్పుడప్పుడూ కొందరు విద్యార్థినిలు, ఉద్యోగినిలు ఒంటరిగా వచ్చి అక్కడ దిగుతుంటారు. ఆసమయంలో వారి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉంటుంది. ఓవైపు ఆటోలకు అదనపు వ్యయం చేయడం, రాత్రివేళ ఆందోళనకు గురవుతుండడం, కనీసం జిల్లాలోని ఉదయగిరి మార్గానికి వెళ్లాలన్నా ఆటోలో నెల్లూరుపాళెంకు వెళ్లాల్సి రావడం ఎంతో వ్యయప్రయాసలతో కూడుకుంటోంది. ఈపరిస్థితిని గమనించిన ఆత్మకూరుకు చెందిన ప్రముఖ నాయకుడు అల్లారెడ్డి కృష్ణారెడ్డి రెండుదశాబ్దాలక్రితమే ఆర్టీసీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు సంవత్సరాల తరబడి పోరాటం చేశారు. 2009లో ఆత్మకూరు శాసనసభ్యులుగా ఎన్నికై రాష్ట్ర ఆర్థికశాఖామంత్రిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి ఈపరిస్థితిని గమనించి అప్పట్లో ఆర్టీసీ రీజనల్, జోనల్, డివిజన్,డిపో స్థాయి అధికారులతో ఓ ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రయాణీకులను రప్పించి ఇతర జిల్లాల, ఇతర డిపోల బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి రానందున ఎంతగా ఇబ్బందిపడుతున్నారో వివరించారు. సమస్య తీవ్రంగా ఉందని, సత్వరమే చర్యలు తీసుకోవాలని రామనారాయణరెడ్డి ఆదేశించారు. అన్నింటికి సరేసరే అంటూ ఇతర డిపోల అధికారులతో మాట్లాడుతామని, అన్నీ బస్సులు ఆత్మకూరు పట్టణంలోకి వచ్చివెళ్ళేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారేకానీ అలాంటి చర్యలు లేనేలేవు. కాగా నెల్లూరుముంబాయి జాతీయరహదారిపై అభయాంజనేయస్వామి విగ్రహం వద్దనుండి ఆత్మకూరు పట్టణానికి ఓ బైపాస్‌రోడ్డు ఉంది. నెల్లూరు వైపునుండి వచ్చే బస్సులు బైపాస్‌రోడ్డుమీదుగా ఆత్మకూరులోకి వచ్చి ఇక్కడనుండి నెల్లూరుపాళెంకు వెళ్ళే అవకాశం ఉంది. కడపవైపు నుండి వచ్చే వాహనాలు కూడా నెల్లూరుపాళెం నుండి ఆత్మకూరుకు వచ్చి అక్కడనుండి బైపాస్‌రోడ్డుమీదుగా జాతీయరహదారిపైకి వెళ్ళవచ్చు. కానీ ఇంతగా ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నా, గతంలో ఆత్మకూరుకు చెందిన పలువురు ప్రజాసంఘాల ప్రతినిధులు ఇక్కడకు విచ్చేసిన రవాణాశాఖామంత్రి పినిపే విశ్వరూప్‌కు ఈవిషయమై వినతిపత్రం సమర్పించినా ఎవరూ స్పందించడం లేదు. గత ఏడాది ఇక్కడకు వచ్చిన రవాణాశాఖామంత్రికి కూడా వినపత్రం ఇచ్చినా ఫలితం లేకపోయింది. ప్రయాణీకులు తీవ్రంగా వ్యవప్రయాసలతో అగచాట్లు పడుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడంలేదు అని సర్వత్రా ప్రశ్నిస్తున్నారు. దూరం తగ్గుతుందన్న కారణంగా బస్సులన్నింటిని బైపాస్‌లుగా నడిపితే ప్రభుత్వరంగ సంస్థకు భావ్యమేనా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఆత్మకూరు పట్టణంలోకి వచ్చి బైపాస్‌మార్గంలో వెళితే కేవలం 10నిముషాల సమయం పడుతుంది. అసలు ఉదయగిరి మార్గానికి వెళ్ళాలంటే సాధారణ ప్రజలతోపాటు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. ప్రజల అవసరాన్నిబట్టి, అనుకూలతనుబట్టి బస్సులను నడపాల్సిన బాధ్యత ప్రభుత్వరంగ సంస్థ ఆర్టీసీకి లేదా, అదీగాక సంస్థ నేడు ప్రభుత్వసంస్థగా ఉన్నందున మరింత బాధ్యతకాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొన్ని బస్సులనైనా నడపాలని కోరుతున్నారు. చెన్నై తదితర ప్రాంతాలనుండి వచ్చే విద్యార్థినిలు, ఉద్యోగినిలు తీవ్ర ఆందోళనకరంగా ప్రయాణాలు చేస్తున్నారు.మరి ఎవరైనా స్పందిస్తారేమో, చర్యలకు పూనుకుంటారేమో చూడాల్సి ఉంది.

# న్యాయవాది శేషాద్రిమృతిపై న్యాయవిచారణ జరిపించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అనంతపురంలో ఇటీవల న్యాయవాది శేషాద్రి మృతిచెందిన సంఘటనపై సిట్టింగ్ న్యాయమూర్తిచేత న్యాయ విచారణ జరిపించాలని ఆత్మకూరు న్యాయ వాదులు డిమాండ్ చేశారు. శేషాద్రి మృతికి నిరసనగా శుక్రవారం వారు విధులను బహిష్క రించి సీఐ శాంతిలాల్ చర్యకు వ్యతిరేకంగా కోర్టుఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ శిరాజుద్దీన్, సీనియర్ న్యాయవాది మోదేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ.. సిఐ శాంతిలాల్‌ను ఉద్యోగంనుండి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక సివిల్‌కేసు విషయంలో న్యాయ వాది శేషాద్రిని అనంతపురం 3టౌన్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి దండించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన శేషాద్రి సిఐ చాంబర్‌లోనే గుండెపోటుకు గురై మృతి చెందాడన్నారు. శేషాద్రివెంట వెళ్ళిన జూనియన్‌నప్యాయవాదిని అనుమతించకపోవ డం శోఛనీయమన్నారు. సివిల్‌కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోరాదని పదేపదే సుప్రీమ్‌కోర్టు చెబుతున్నా శాంతిలాల్ ఖాతరుచేయకపోవడం దారుణమన్నారు. న్యాయవాది మృతికి బాధ్యతవహిస్తూ ప్రభుత్వం వెంటనే ఆకుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాది సురేష్ మాట్లాడుతూ శేషాద్రి మృతిపై క్రిమినల్‌కేసు నమోదుచేసి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎల్.వి.రమణయ్య, కె.వి.శేషారెడ్డి, నందా ఓబులేశు, హరికృష్ణ, తిరుపతమ్మ, రహమతున్నీసా, సురేష్, మల్లికార్జున, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## మూన్నాళ్ళ ముచ్చటగా ప్రజలకు..

# చౌకగా బియ్యం, కందిపప్పు సరఫరా




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో 4నెలల క్రితం ధరలనియంత్రణలో భాగంగా ప్రభుత్వం ప్రజలకు చౌకగా బియ్యం, కందిపప్పులను అందించేలా సరికొత్త నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు ఆత్మకూరులోని శ్రీ సింహాద్రిమెగాస్టోర్ వద్ద చౌకధరల సరుకుల పంపిణీని అప్పటి స్థానిక ఆర్డీవో కె.మధులత ప్రారంభించారు. ఆర్డీవో మధులత, తహశిల్దారు శివనాగిరెడ్డి, మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి, సీఎస్ డిప్యుటి తహశిల్దారు తదితరులు ప్రజలకు బియ్యం, కందిపప్పులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధు లత మాట్లాడుతూ.. రాష్ట్రంలో ధరల నియం త్రణలో భాగంగా వినియోగదారుల వ్యవహా రములు, ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల కమీషనర్, మేనేజింగ్ డైరెక్టర్ల సమక్షంలో ఈనెల 8వతేదీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్‌మిల్లర్లు, పప్పు ధాన్యల మిల్లర్లు, హెూల్‌సేల్, రిటైల్ వ్యాపా రులు, అనబంధసంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారని పేర్కొన్నారు. దేశవాళీకందిపప్పు ఒక కెజి మార్కెట్లో 181 రూపాయలుండగా వినియోగదారులకు 160 రూపాయలకే అందించేలా, నాణ్యమైనస్టీమ్ బియ్యం (బిపిటిరకం) కెజి ధర మార్కెట్లో దాదాపు56రూపాయలుండగా 49 రూపాయలకే అందించేలా, నాణ్యమైన రా బియ్యం కెజి మార్కోట్‌ధర 52.40 రూపాయలు కాగా 48రూపాయలకే అందించేలా, ఈ బియ్యం, కందిపప్పులను ప్రత్యేక కౌంటర్లద్వారా అందించేలా నిర్ణయించారని ఆర్డీవో పేర్కొన్నారు. ఈమేరకు ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదుట ఉన్న సింహాద్రిమెగామార్ట్‌లో వినియోగదా రుల సౌకర్యార్థం శనివారం ప్రత్యేక కౌంటర్‌ను ప్రారంభించామని మధులత వెల్లడించారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు. కాగా బియ్యం నాశిరకంవి అని, కందిపప్పు ధర మార్కెట్లో ఉన్నవిధంగా ఉందంటూ క్రమీణా జనాలు వాటిని తీసుకునేందుకు ఇష్టపడలేదు. ఎవరూ రాకపోవడంతో ఈ కార్యక్రమం నిలిపివేశారు. ప్రభుత్వం ఏదేని కార్యక్రమం అమలుచేసేసమయంలో నిర్ణీత లక్ష్యాలు, నాణ్యత సక్రమంగా ఉండేలా , ప్రజాలకు లాభసాటిగా, ప్రయోజనకరంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# అధికారులకు తెలుగుదేశం నాయకుల సన్మానాలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరుకు చెందిన రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు దావా పెంచలరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్తానిక అధికారులను కలిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్తానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, డీఎస్పీ వేణుగోపాల్, సిఐ గంగాధర్, ఎస్ఐ షేక్ జిలానిబాషా, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్‌లను వారు కలిసి శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన



సంవత్సరంలో కూడా తాము తమవంతుగా అధికారుల విధులకు సంపూర్ణ సహకారమందిస్తామని దావా పెంచలరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుదేశం అధికారప్రతినిధి చంద్రా వెంకట సుబ్బానాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాణెం పెంచలయ్య, పి.శ్రీరాములు, టిడిపి నాయకులు జూగుంట చినకొండయ్య, నందా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జేసీని కలిసిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నేతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్‌తో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పందిటి సుబ్బయ్య, మన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు ఇతర నేతలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో నందిపాటి దాచేలు, దీపు బాబు, పలిగేల చిన్నయ్య, కాకులూరి సీనయ్య, పాదర్తి రమేష్, నాగార్జున, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు బీదకు శుభాకాంక్షలు : పద్మశాలి నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అఖిలభారత పద్మశాలి సంఘం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు, బిసి సంగం అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు యాదవ్ పుష్పగుచ్చాలు శాలువాలతో బీద మస్తాన్ రావుని ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఒక ప్రత్యేక కార్యక్రమం కోసం నెల్లూరు ఇచ్చేసిన మస్తాన్రావు ఆయన స్వగృహంలో కలిసి శు భాకాంక్షలు తెలుపుతూ బిసి సంఘాల సమస్యలు బీసీ భవన్, చేనేత భవన్ పై మస్తాన్ రావుకి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా ప్రయత్నం చేస్తానని అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లి బీసీలు అభివృద్ధి కోసం పాటుపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ గోపాల్ సోమ రాధ మాజీ కార్పొరేటర్ లలితారాం, జనసేన నేత నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియో యూనియన్ కార్యవర్గం ఎన్నిక



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానికంగా ఉన్న ఫోటో స్టూడియో యూనియన్ కొత్త కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. యూనియన్ అధ్యక్షులుగా ఓంకారం వెంకటప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేటెస్ట్ 4కే టెక్నాలజీని స్టూడియోల్లో ప్రవేశపెట్టి, కస్టమర్లకు అధునాతన ప్రింటింగ్, మిక్సింగ్ సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించుకుని స్టూడియోల పనితీరును మెరుగుపరుస్తాం. పట్టణంలోని అన్ని స్టూడియోల్లో ఒకే ధరలను అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం," అని చెప్పారు. ప్రధాన కార్యదర్శి పి.నారాయణ రెడ్డిట్రెజరర్: పవన్ కుమార, వైస్ ప్రెసిడెంట్: అశోక్, సభ్యులు పవన్, ఆర్.కె. రఫీ, జిలాని, రమేష్, నాగేంద్ర, గౌరవ అధ్యక్షులు నారాయణ, కృష్ణమూర్తి, మిక్సింగ్ రఫీ, యూనియన్ సభ్యులంతా ఈ కార్యవర్గానికి సహకరించి, స్టూడియోల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు.

# నరసింహస్వామి దర్శనానికి విదేశీ భక్తులు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంకు శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమం పెంచలకోన అమ్మ కరుణామయి విజయేశ్వరీదేవి విచ్చేసి స్వామి వారిని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు ఆలయ చరిత్రను వివరించి తీర్ధ ప్రసాదములు, శేషవస్త్రం అందచేశారు. అదేవిధంగా వారితో విచ్చేసిన విదేశి శిష్య బృందంకు ఆలయ చరిత్రను ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆంగ్లంలో వివరించారు. అనంతరం ఆలయంలో శ్రీ అమ్మ కరుణామయి విజయేశ్వరీదేవి భక్తులకు మోక్షం, మోక్ష మార్గం గురించి ఉపదేశం చేసి నారాయణ మంత్రం, మహాలక్ష్మి అమ్మవారి మంత్రం, నారసింహ మంత్రంలను భక్తులతో పలికించారు. పై కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, ఆశ్రమం డైరెక్టర్లు విజయ్ భరత్, విజయ్ గోకుల్, మేనేజర్ శేషయ్య, ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, మురళీధరా చార్యులు, రాఘవా చార్యులు, అప్పలాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో సావిత్రిబాయికి నివాళి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని ఉప్పు భాస్కర్ టిడిపి అధికార ప్రతినిధి, జిల్లా బీసీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ సాధికార కన్వీనర్ పిఎల్ రావు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కంచి జ్ఞానేంద్ర పాల్గొని ఆమె యొక్క జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆసం సురేష్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కొమారి విజయమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేర్పిన విద్య చూపిన మార్గం ఈరోజు మహిళలందరూ చైతన్యం అయినారు అంటే ఆమె యొక్క గొప్పతనమైన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు సారంగం గున్నయ్య బీసీ నాయకులు గంధం అంకయ్య ఉదయగిరి అనిల్ కుమార్ వేలూరు దుశ్యాంత్ ఉప్పు కృష్ణ శ్రీదేవి సుశీలమ్మ నూరు భాష సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళల రక్షణ కోసమే 'సఖి'

▶ న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయ మూర్తి వాణి




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** అత్యాచార బాధిత మహిళల్లో ఆత్మ స్థైర్యం నింపి వారికి న్యాయ పరమైన సూచనలు సలహాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో సఖి కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే.వాణీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొల్పి వున్న సఖి కేంద్రాన్ని న్యాయమూర్తి వాణి సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మహిళల నుద్దేశించి పలు సూచనలు సలహాలు అందించారు. 18 సంవత్సరాల వయసులోపు యువతులపై జరిగిన లైంగిక దాడులలో బాధితులైన వారికి వన్ స్టాప్ సఖి కేంద్రంలో న్యాయ సహాయం, కౌన్సిలింగ్ ద్వారా మానసిక ధైర్యం లభిస్తుందని ఆమె అన్నారు. బాధిత మహిళలకు ఏమైనా న్యాయ సాయం కావాల్సిన పక్షంలో జిల్లా కోర్టు ఆవరణలోని లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదిస్తే తగు న్యాయ సాయం చేస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సఖి ఏవో షేక్ షహనాజ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక దుర్వినియోగంపై..

## కృష్ణపట్నం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం పంచాయతీలో పంచాయతీ పాలక వర్గంతో పాటు పనిచేసిన పంచాయతీ కార్యదర్శి ఆర్థికపరమైన దుర్వినియోగానికి పాల్పడినట్లు రాష్ట్ర ప్రభుత్వం జరిపిన విచారణ ప్రక్రియలో నిర్ధారణ కావడంవల్ల కృష్ణపట్నం సర్పంచ్ వజ్రమ్మ అధికారాలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారి తగిన వివరాలు వెల్లడిస్తూ తగిన ఉత్తర్వులను అధికారులకు పంపారు. ఇకమీదట కృష్ణపట్నం పంచాయతీ అభివృద్ధి పనులు సంబంధించి ఆర్థిక లావాదేవీలు చెక్కు రూపేనా జరిగే అంశాలపై అధికారులకు తగిన ఆదేశాలు రావడం జరిగింది. ఇప్పటికే ఈ పంచాయతీలో పనిచేసిన ఇద్దరు కార్యదర్శులు సస్పెండ్ అయిన విషయం తెలిసిందే.

## నిర్ణీత గడువులో సమస్యలు పరిస్కారం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గండిపాలెం గ్రామంలో శుక్రవారం తహసీల్దారు సుభద్రఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై ప్రజలు, రైతులు వినతులు సమర్పించారు. ప్రజలు అందజేసిన అర్జీలకు త్వరితగతిన పరిష్కారమార్గం చూపుతామని ఆమె తెలిపారు. గ్రామసభలో 11అర్జీలు వచ్చినట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేంద్ర, విఆర్వో వెంకటేశ్వర్లు సర్వేయర్ శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజమన్నార్ అవతారంలో రంగనాథుడు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం పగల్ పత్తు ఉత్సవాలలో భాగంగా సాయంత్రం 4వ ఉత్సవం అయిన శ్రీ రాజమన్నార్ అవతారంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ రంగనాథ స్వామి కనివిందు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంకు ఉభయదాత కీ.శే మొగిలి నంబెరుమాళ్ శెట్టి కుమారులు కీ.శే మొగిలి రాధాకృష్ణయ్య శెట్టి కుమారుడు మధుసూదన్ రావు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంకు జిల్లా ఆలయ ఈఓ శ్రీ ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన చైర్మెన్ శ్రీ మంచికంటి శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులు వీరెపల్లి పద్మజ, దేవస్థాన సిబ్బంది కార్యక్రమం నందు పాల్గొన్నారు.

## రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి 28వ డివిజన్ కార్పొరేటర్ చెక్క అహల్య సాయి సునీల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు గుంతలు పడడంతో వాహనదారులకి చాలా ఇబ్బందులు పడడం జరిగింది. 28వ డివిజన్లోని కేశవ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు, కరెంట్ ఆఫీస్ సెంటర్ మెయిన్ రోడ్డులో బీటీ రోడ్డు వేసి వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు. త్వరలో కె.వి.ఆర్ పెట్రోల్ బంక్ నుంచి అయ్యప్ప గుడి దాకా, అదేవిధంగా డీ.కే డబ్ల్యూ కాలేజ్ నుంచి డైకస్ రోడ్డు సెంటర్ వరకు రోడ్లు అద్భుతంగా తయారవుతుంది.

## మన సేవా సంస్థ ఆధ్వర్యంలో నేత్రదానం



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** విడవలూరుకు చెందిన మన సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నేత్రదానం జరిగింది. సంస్థ నిర్వాహకులు దేవళ్ల శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. అల్లూరు మండలం నార్త్ ఆములూరు గ్రామానికి చెందిన రావుల మల్లిఖార్జున్ (52) అనారోగ్యంతో మృతిచెందగా ఆయన నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు జిల్లా ప్రభుత్వ వైద్య శాలకు దానంచేసి తెలిపారు. మల్లికార్జున్ చివరి కోరిక మేరకు ఆయన కుటుంబ సభ్యులు నేత్రాలను నెల్లూరుకు చెందిన ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్కు దానం చేయగా, ఐ టెక్నీషియన్ సునీల్ సేకరించినారు.

## జొన్నవాడకు విచ్చేసిన విజయేశ్వరి దేవి

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంకు నెల్లూరు జిల్లా పెంచలకోనలో ఉన్న శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమం శ్రీ కరుణామయి శ్రీ విజయేశ్వరి దేవి అమ్మతోపాటు సుమారు 50 మంది విదేశీ భక్తులు శుక్రవారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి అతిధులకు స్వాగత ఏర్పాట్లు చేయించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారికి మల్లికార్జున స్వామి వారికి శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ కామాక్షితాయి అమ్మవారి దర్శనం కల్పించారు. ఆలయ అర్చకులు అతిధులను శేష వస్త్రములతో సత్కరించి వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదములు అందజేశారని ఆలయ అధికారులు తెలిపారు.

